ఈనాడు
హనుమకొండ
బుధవారం ఫిబ్రవరి 22, 2023 5



# ఆలోచనలు.. ఆవిష్కరణలు!!

'నువ్వేం ఆలోచిస్తావో అలాగే ఉంటావ్' అన్నారు గౌతమ బుద్ధుడు. ఈ ప్రపంచంలో మనిషి భౌతికంగా రూపమిచ్చే ప్రతిదీ మొదట అతని మెదడులో ఆలోచనగా రూపు దాలుస్తుంది. తద్వారా గొప్ప ఆవిష్కరణ సాకారమవుతుంది. చెట్టుపై నుంచి యాపిల్ కిందకే ఎందుకు పడింది? పైకెందుకు వెళ్లలేదని న్యూటన్ ఆలోచించారు.. కాబట్టే భూమ్యాకర్షణ శక్తి గురించి మనకు తెలిసింది. మనిషి మెదడు పదునెక్కాలంటే బుర్ర గొప్ప ఆలోచనలు చేయాలి.. వాటిని సాకారం చేసేందుకు ఆచరణకు దిగాలి. **నేడు ప్రపంచ ఆలోచనా దినోత్సవం (వరల్డ్ థింకింగ్ డే).** ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్‌కు చెందిన పలువురు ఆవిష్కర్తల గురించి ప్రత్యేక కథనం. –ఈనాడు, వరంగల్



### అలా మొదలైంది

ప్రపంచ ఆలోచన దినోత్సవం 1926లో ప్రారంభమైంది. స్కౌట్స్ గైడ్స్ అమ్మాయిలు మేటిగా ఎదగాలని దీన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం ఒక కొత్త అంశంతో విశ్వ వ్యాప్తంగా నిర్వహిస్తారు ఈ సారి 'మన ప్రపంచం, మన శాంతియుత భవిష్యత్తు' అనే అంశంతో నిర్వహిస్తున్నారు.

## 'అగ్రిమేట్' యాప్

కోతల సమయంలో కూలీలు దొరకరు. కొన్ని చోట్ల కూలీలున్నా వారికి సరైన పని దొరకదు. ఈ సమస్యకు ఓ అప్లికేషన్ రూపొందించారు హనుమకొండ జిల్లా దిల్లీ పబ్లిక్ పాఠశాల్లో చదువుతున్న నలుగురు విద్యార్థులు. వీరిలో ముగ్గురు 11వ తరగతి, ఒకరు 12వ తరగతి. వీరి ఆలోచన జాతీయ స్థాయిలో మేటిగా నిలిచింది. దిల్లీ ఐఐటీలో సీబీఎస్ఈ పాఠశాలల విద్యార్థులతో 'యూత్ ఐడియాథాన్ 2022' పోటీలు జరిగాయి. అందులో దేశవ్యాప్తంగా 5 వేల పాఠశాలల నుంచి 62వేల మంది విద్యార్థులు తమ స్టార్టప్‌తో పోటీ పడ్డారు. ఇన్ని వేల మందిలో మనవారు మొదటి 25 జట్లలో మేటిగా నిలిచి రూ. 10వేల నగదు బహుమతి అందుకున్నారు. 'అగ్రిమేట్' అనే యాప్‌ను కె.రాజేశ్వరి, జి.స్వేహాని నాయక్, రోహిత్ రాథోడ్, దూత్ రాఘవ రూపొందించారు. వీరిలో ఇద్దరు విద్యార్థులు వ్యవసాయ కుటుంబంలో నుంచి వచ్చారు. కూలీల దొరక్క గ్రామాల్లో రైతులు పడుతున్న సమస్య నుంచే ఈ ఆలోచన వచ్చింది. రైతులు, కూలీలను అనుసంధానం చేసేలా ఈ యాప్‌ను డిజైన్ చేయడంతో ఇది అంకుర పోటీల్లో మేటిగా నిలిచింది.






దిల్లీలో అంకుర బహుమతి అందుకుంటున్న దిల్లీ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు

## ఖర్చు లేకుండా విత్తనాలు వేసుకోవచ్చు..